## బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన

**చేవెళ్ల నవంబర్ 24, ప్రభాతవార్త :** ముడిమ్యాల గ్రామం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం ముడ్యిమాల గ్రామంలో ముడిమ్యాల గ్రామం నుండి మల్కాపూర్ గ్రామం వరకు 3,70 లక్షల రూపాయలతో వేసే బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను పరిష్కరిచండంతో పాటు గ్రామానికి గల రోడ్లను అభివృద్ధి చేయడం కోసం చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ముడిమ్యాల గేటు నుండి ముడిమ్యాల రావులపలల్లి వరకు గతంలో రోడ్డును మంజూరు చేశారన్నారు. ముడిమ్యాల- మల్కాపూర్ రోడ్డు పనులు పూర్తయితే రైతులకు ప్రజలకు ఎంతో మెలు జరుగుతుందన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, మురుగుకాలువలను పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ గణేష్, ఎఈ ప్రభాకర్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఎంపిటిసిలు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, బూర్ల సాయినాథ్, మైనార్టీ అద్యక్షుడు వాజీద్, గ్రామస్తులు గోనే హరికిషన్‌రెడ్డి, గోనే సుదర్శన్‌రెడ్డి, గొనే గోపాల్‌రెడ్డి, గోనే గోవర్దన్‌రెడ్డి, గోనే జంగారెడ్డి, పడాల శ్రీనివాస్, గోనే దినేష్‌రెడ్డి, మల్గాని సత్యం, యంజాల వినోద్, గౌలి కార్ సతిష్, ఊరడి రాజు, ఊరడి సతీష్, ఎండి హనీఫ్, ఎండీ ఫహీమ్, ఎండి నయిమ్, ఎండి ఖాజామియా, ఎండి హాఫీజ్, గౌడచర్ల బీరప్ప, గౌలికార్ దుర్గేష్, గౌడి చర్ల శ్రీనివాస్, గౌడిచర్ల మల్లేష్, మల్గాని మహేందర్, చాకలి గోపాల్, సూద రాములు, ఎండి యూనస్, పిచ్చకుంట్ల లక్ష్యయ్య, ఎర్రవల్లి రామచంద్రయ్య, సంకెపల్లి సాయిలు, తెలుగు శ్రీనివాస్, గౌడిచర్ల మహేందర్, సంకెపల్లి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేసిన ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# అందరి చూపు పల్లె వైపే




### పంచాయతీ ఎన్నికల్లో పోటీకి అన్ని పార్టీల్లోనూ ఉత్సాహం

- అభ్యర్థుల ఎంపికకు నియోజకవర్గ స్థాయిలో కసరత్తు
- ఆధిపత్యాన్ని చాటటానికి అధికారపార్టీ వ్యూహం
- గ్రామాల బాట పట్టనున్న కాంగ్రెస్ అగ్రనేతలు
- అభ్యర్థుల ఎంపికకు ఏకాభిప్రాయ సేకరణ
- పోటీ ఎక్కువగా ఉన్న చోట ఎమ్మెల్యేల జోక్యం
- గెలుపు బాధ్యతలను సీనియర్లకు అప్పగించిన మంత్రి శ్రీధర్‌బాబు
- పదేళ్లుగా ఉన్న పట్టును నిలుపుకోవటానికి గులాబీ ప్రముఖుల కసరత్తు
- ప్రచార వ్యూహాలకు పదునుపెడుతున్న సబితా ఇంద్రారెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబరు 25 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ వార్‌కు ఈసి షెడ్యూల్ విడుదల చేయడంతో జిల్లాలో ఎన్నికల వేడి ప్రారంభమైంది. మూడు విడతలుగా పోలింగ్ జరగనుండటంతో గ్రామాల్లో ఆశావాహుల హడావుడి మొదలైంది. రిజర్వేషన్ల విషయంలో కూడా స్పష్టత రావడంతో పోటీకి ఎవరికి వారు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు పోగా ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 531 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మరోవైపు జిల్లాలో మూడు ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపికి పంచాయతీ ఎన్నికలు సవాల్‌గా మారనున్నాయి. ఇతర వామపక్ష పార్టీల నాయకులు కూడా ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి వ్యూహ ప్రతి వ్యూహాలను రూపొదించుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలలో టిఆర్‌ఎస్ చెందిన అభ్యర్థులే అత్యధికంగా పాగా వేశారు. దశాబ్దకాలంగా వీరి హవా కొనసాగుతోంది. దీంతో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తమ మిగతా 2లో

# తొలివిడత ఫైట్ 8 మండలాలు

- జిల్లాలో 594 పంచాయతీలకు ఎన్నిక
- 5,058 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు
- నోటిఫికేషన్ విడుదలతో గ్రామాల్లో ఎన్నికల వేడి
- 30న ఏడు, వచ్చేనెల 3న ఐదు మండలాల పరిధిలో పోలింగ్
- రేపు నామినేషన్ల స్వీకరణకు సన్నాహాలు

**వికారాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** ఎట్టకేలకు గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసింది. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. బీసీ రిజర్వేషన్ల అమలు పై కాస్త జాప్యం జరుగడంతో ఎన్నికల నోటిఫికేషన్ విడు దలతో అభ్యర్థులు ఎంతో ఉత్సా హంతో బరి లో దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో 594 గ్రామ పంచాయతీలకు గాను 5,058 పోలింగ్ స్టేషన్లను అధి కారులు ఏర్పాటు చేశారు. జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలు మూ డు విడతల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11వ తేదీన, రెండవ విడత ఎన్నికలు డిసెంబర్ 14న, మూడవ విడత ఎన్నికలు డిసెంబర్ 17వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మొదటి విడతలో జిల్లాలోని తాండూరు, బషీ రాబాద్, యాలాల్, పెద్దెముల్, కోడంగల్, దౌల్తాబాద్, బొం రాస్‌పేట్, దుద్యాల్ మండలాల గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. రెండవ విడతలో వికారాబాద్, ధారూరు, మోమిన్‌పేట్, నవాబుపేట్, బంట్వారం, మర్పల్లి, కోట్‌పల్లి మండలాల్లోని గ్రామ పంచాయతీలకు నిర్వహిం చనున్నారు. మూడవ విడతలో పరిగి, పూడూరు, కుల్కచర్ల, చౌడాపూర్, దోమ మండలాల్లోని గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 27 నుంచి ప్రారంభం కానుంది. మొదటి విడత ఎన్నికలక్సు 27న, రెండవ విడత ఎన్నికలకు 30వ తేదీన, మూడవ విడత ఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీన నామినేషన్లు ప్రారంభం కానున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.




వృద్ధులను సత్కరిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

## కన్నవాళ్లను వదిలేస్తే చర్యలు తప్పవు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 25, ప్రభాత వార్త :** తల్లిదండ్రులను (వయో వృద్ధులను) కుమారులు, కుమార్తెలుగా బాధ్యత వహిస్తూ వారి పోషణ, సంక్షేమాన్ని చూడాలని, వయో వృద్ధులను వారి పిల్లలు సరిగ్గా చూడకుంటే మాత్రం వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటా యని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వయోవృద్ధులను ఆమె సన్మానించి సత్కరించి మెమోంటోలను, ప్రశంస పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించుకుని వృద్ధులను ప్రోత్సహించటానికి ఆట పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లా డుతూ తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంక్షేమం చట్టం 2007కల్పిస్తున్న రక్షణ, హక్కులపై వయోవృద్ధులకు అవగాహన కల్పించటం జరిగిందన్నారు. వృద్ధుల పోషణ, ఆరోగ్య సమస్యలను వారి పిల్లలు సరిగ్గా చూసుకోవాలని, ఎవరైనా నిరాధారణకు గురిచేసినా సరిగ్గా మిగతా 2లో

## జిల్లాకు కోటి 29 లక్షల చేప పిల్లలు

- రూ.కోటికి పైగా ఖర్చు చేస్తున్నాం
- మత్స్యకారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు
- సహకార సంఘ భవనాలకు కృషి చేస్తా
- శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్‌పేట్, నవంబరు 25, ప్రభాతవార్త :** మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పెద్ద మొత్తంలో చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం మోమిన్ పేట్ మండలకేంద్రంలోని నందివాగు ప్రాజెక్టులో చేప పిల్లల ు విడుదల చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో 48 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, అనంతరం దేవరంపల్లి, చక్రంపల్లి గ్రామాల్లో 3 కోట్ల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల ు సభాపతి చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో సభాపతి మాట్లాడుతూ, మత్స్యకారుల కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపల ు పట్టుకొని తమ కుటుంబాల ు పోషించుకుంటూ జీవనోపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున చెరువులలో చేప పిల్లల ు వదలడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారుల ు సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపల ు వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు. జిల్లాలో కోటి 29 లక్షల చేప పిల్లల ు వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయన్నారు. దీనికి కోటి 7 లక్షల రూపాయల ు వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. నంది వాగు చెరువులో లక్ష 92 వేల చేప పిల్లల ు వదలడం జరుగుతుందని సభాపతి తెలిపారు. మత్స్య సహకార సంఘ భవనాలకు తన వంతు కృషి చేస్తానని సభాపతి హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలతో పాటు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని సభాపతి తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళ ు మంజూరు చేయడం జరుగుతుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఆడపడుచు ను గౌరవించుకునే విధంగా నాణ్యమైన చీరల ు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రహదారులకు ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్ల నిర్మాణానికి ఆర్‌అండ్‌బి ద్వారా 554 కోట్లు, పంచాయతీరాజ్ ద్వారా 160, కోట్ల రూపాయలు మంజూరు చేసి ప నులు మొదలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. మత్స్యకార అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ, మహిళా మత్స్యకారుల ు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ప్రతి మత్స్య సహకార సంఘంలో వందకు 100, శాతం సభ్యత్వం కలిగి ఉండాలని ఆయన సూచించారు. మత్స్య సహకార సంఘంలో ఉన్న సభ్యులు అకాల మరణం చెందినట్లయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 7 లక్షల రూపాయల నష్టపరిహారం అందిస్తుందని ఆయన తెలిపారు. మత్స్య సహకార సంఘాలకు స్వంత భవనాలు ఉండేవిధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి, మండల ప్రత్యేక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ రవిందర్, ఎంపీడీఓ సృజన సాహిత్య, మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, జిల్లా స్థాయి సీనియర్ నాయకులు నర్వోత్తం రెడ్డి, నందీవాగు చెరువు చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.


బోరు సహకార ప్రారంభోత్సవ దృశ్యం

## ఊరి కోసం .. ఒకే ఒక్కడు

- అపర భగీరథుడిగా అశోక్
- సొంతంగా రూ.3 లక్షలు ఖర్చు చేసి మూడు వార్డులకు బోరు బావి
- సింగిల్ విండో చైర్మన్ దాతృత్వానికి స్థానికుల అభినందన

**నందిగామ, నవంబరు 25, ప్రభాతవార్త :** తనకోసం ఆలోచించేవాడు మనిషి.. పదిమంది బాగు కోసం ఆలోచించే తత్వం ఉన్న వ్యక్తి చక్రవర్తి అయ్యాడు. అదే స్ఫూర్తితో సమాజ సేవలో ముందుకు సాగుతున్నారు చేగూరు సింగిల్ విండో చైర్మన్ గొర్లపల్లి అశోక్. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంచినీరు అందించడం కోసం వెంకమ్మగూడ గ్రామపంచాయతీలో సుమారు రూ. 3 లక్షలు సొంత ఖర్చులు వెచ్చించి 2,3,7 వార్డులోమంచినీటి బోరు బావి తవ్వించి మోటర్ బిగించారు. గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం బోరుబావి త్రవించి మోటర్ బిగించిన గొర్లపల్లి అశోక్ సేవలను గ్రామస్తులు కొనియాడుతున్నారు. సొసైటీ చైర్మన్ గా ప్రగతి పథంలో దూసుకెళ్తూ ఇటు సమాజ సేవలో తన వంతు కృషి చేస్తూ అశోక చక్రవర్తిగా వెలుగొందుతూ పలువురికి ఆదర్శంగా నిలిచారు.

## ట్రాక్టర్‌కు రూ.2వేలు

- రెవెన్యూ అధికారుల మౌనం ఖరీదు
- బిజ్జారం వాగు నుంచి పెద్ద ఎత్తున ఇసుక రవాణా
- రాత్రి వేళల్లో జోరుగా తవ్వకాలు


వాగులో ఇసుక తవ్విన దృశ్యం


ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్

**పెద్దేముల్, నవంబరు 25, ప్రభాతవార్త:** మాముళ్ళ మత్తులో సంబందిత అధికారులు మౌనం వహిస్తుండటంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. రాత్రి వేళలో పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్ల మోతకు నిద్ర కరువుతోందని రుక్మాపూర్, మంబాపూర్ గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. బోంకూరు-బిజ్జారం

వాగు నుంచి పెద్దేముల్ మండలం రుక్మాపూర్, మంబాపూర్ మీదుగా అనుమతులు లేకుండా ఎనిమిది నుంచి పది ట్రాక్టర్లలో ఇసుకను అక్రమ రవాణ చేస్తున్నారు. రాత్రికి రాత్రే వాగును తవ్వేస్తు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇష్టానుసారంగా ఇసుక దోపిడి చేయడంతో భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం ఉందని పలువురు పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దేవాలయాల అభివృద్ధి పేరిట ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 30 వేలు వసులు చేసినట్లు తెలిసింది. అంతేగాకుండా భూయజమానుల పొలాల్లో నుంచి ఇసుక తీసుకురావడానికి ఒక్క ట్రాక్టర్‌కు నెలకు రూ.3 వేలు చొప్పున చెల్లించెందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. రాత్రి వేళలో దర్జాగా ఇసుక రవాణ చేస్తున్న సంబందిత రెవిన్యు, పోలీసు అధికారులు మౌనం వహించడంలో అంతర్యమేమిటోనని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. సంబందిత అధికారులకు రోజుకు ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 2 వేలు ఇచ్చెందుకు బేరం కుదుర్చుకున్నట్లు తెలిసింది. అధికారులకు మాముళ్ళు ముట్టచెప్పడంతోనే ఇసుకాసురులు దర్జాగా ఇసుకను తరలిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎక్కువగా ట్రిప్పులు చేయాలనే తపనతో ఓవర్ స్పీడ్‌గా ఇసుక ట్రాక్టర్లను నడిపిస్తు భయాందోళన సృష్టిస్తున్నారు. గతంలో మంబాపూర్ చౌరాస్తా వద్ద పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు చేయడం వల్ల అక్రమ ఇసుక రవాణను అరికట్టారు. ప్రస్తుతం చెక్‌పోస్టు లేనందున అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా ఉండటంతో ఇష్టానుసారంగా ఇసుకను రవాణ చేస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతకు ముందు టాస్క్‌పోర్స్ పోలీసులు దాడులు చేసి ఇసుక అక్రమ రవాణ అరికట్టి కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం అవేమి లేకపోవడంతో ఇసుక వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలు అన్నచందంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు.

**తహసిల్దార్ వివరణ :** అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణ సాగుతోందని తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్‌ను వివరణ కోరగా, అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశించామని అన్నారు.


పోలీసు అధికారులకు పలు సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

## అలసత్వం వహిస్తే ఉపేక్షించను

- పోలీసులకు ఎస్పీ స్నేహమెహ్రా హెచ్చరిక
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ
- అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలన
- ప్రతి ఫిర్యాదునూ బాధ్యతగా తీసుకోవాలని ఆదేశం

**వికారాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** విధుల్లో అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాల ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ, స్పెషల్ బ్రాంచ్, సైబర్ క్రైమ్ తదితర విభాగాల ు క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డుల ు తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో మాట్లాడారు. అధికారుల పనితీరు ు, బాధ్యతల ు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణ ను. భాధ్యతగా పరిసరాల ు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ పెండింగ్‌లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, శాఖాపరమైన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా ప నులు పూర్తి చేయాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప నుల ు వేగవంతం చేయాలని అన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## చౌదరిగూడలో అక్రమ నిర్మాణాలపై కొరడా

### కూల్చివేసిన హైడ్రా అధికారులు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ చౌదరిగూడలోని ప్రభుత్వ అసైన్ట్‌మెంటు భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్ట డాలను మంగళవారం హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నెంబరు 866, 867లలో దాదాపు 800 గజాల స్థలంలో ఇటీవల వైన్స్‌షాపు ఏర్పాటు కోసం నిర్మాణం చేపట్టారు. అసైన్ట్‌భూమిలో నిర్మాణాలు చేపట్ట డంతో వెంకటాద్రి టౌన్‌షిప్ కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు కూల్చివేశారు. తాము న్యాయబద్ధంగా కొనుగోలు చేశామని షెడ్డును కూల్చొద్దని నిర్మాణదారులు హైడ్రా అధికారులను బ్రతిమిలాడిన వారు పట్టించుకోలేదు. అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు హెచ్చరించారు.


కట్టడాలను తొలగిస్తున్న దృశ్యం

# అలియాబాద్‌లో మెడికల్ విద్యార్థుల ర్యాలీ

## ధూమపానానికి దూరంగా ఉండాలని నినాదాలు

**శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త :** ప్రజలు ధూమపానానికి దూరంగ ఉండాలని, దానికి అలవాటు పడి అనారోగ్యానికి గురికావొద్దు అంటూ మెడిసిటీ ఇన్స్‌స్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఘనపూర్ (మెడికల్) విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని కన్వెన్షన్ హాల్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నినాధాలు చేస్తూ వైద్య విద్యార్థులు ధూమపానానికి దూరంగ ఉండాలని సిటపిడి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ విద్యార్థులు ఈ ర్యాలీలో సుమారు 150మంది వరకు పాల్గొని పొగాకును వదిలిపెట్టాలని, ధూమపానాన్ని అరికట్టటానికి ఫ్లకార్డులను ఉపయోగించి నినాదాలు చేస్తూ ప్రజలను ఆకర్షింప చేస్తూ చైతన్యం చేశారు. ఆ తరువాత అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద అవగాహన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మెడిసిటీ ఇన్స్‌స్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రొఫెసర్ హెచ్ఓడి ఫల్మనరీ మెడిసిన్ డాక్టర్ కంభం పాటి శైలజ మాట్లాడుతూ ధూమపానం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని, ధూమపానం చేసే వారికి ఊపిరితిత్తులు త్వరగా పాడవుతాయని, తద్వారా శక్తి తగ్గి ఊపిరి పీల్చుటం ఇబ్బందిగా మారుతుందన్నారు. అదీ చివరకు ప్రాణాంతకంగ మారుతుందని హెచ్చరించారు. అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ దుమ్ము దూళిలో పనిచేసే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధుమ్ము దూళిలో నిరంతరం పనిచేసే వారికి ఊపిరి తిత్తులలోనికి చేరటం వల్ల రోగాలు వస్తాయని అన్నారు. పలు రకాల వైరస్‌లతో పాటు కాలుష్యం, వాతావరణం కారణంగ ఊపిరితిత్తులు దెబ్బతింటాయని పట్టించుకోకుంటే నిమోనియా గ మారుతుందని ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని జాగ్రత్తలు పాటించాలన్నారు. ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న వారు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇలాంటి ఇబ్బందులు వచ్చిన వారికి మెడిసిటీలో ఉచిత పరీక్షలు నిర్వహిస్తారని ఆలస్యం చేయకుండ చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు వైద్యులు, పిజి చేస్తున్న వైద్యులతో పాటు ఎంబిబిఎస్ విద్యార్థులు, మాజీ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బి.రాంరెడ్డి, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## చిత్రపురి కాలనీలో పచ్చని చెట్లపై వేటు

**నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త :** మణికొండలోని చిత్రపురి కాలనీ సమీపంలో 11.ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్న పచ్చటి చెట్లను నరికేసి పర్యావరణంకు హాని చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకుల బృందం ఆరోపించింది. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లాది మొక్కలు నాటి పర్యావరణంను కాపాడిందని, ఈ సర్కారు హయాంలో పచ్చగా ఉన్న చెట్లపై గొడ్డలి వేటు వేయడం జరుగుతుందని బిఆర్ఎస్ నాయకుల బృందం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ ఒక్క చెట్టును కొడితేనే వాల్టా చట్టం కింద అరెస్టులు చేస్తున్నారని, ఇంత భారీ ఎత్తున పట్టపగలు వందలాది చెట్లను కొట్టేస్తున్నా ఏ అధికారి స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. వందలాది పక్షుల గూళ్లను నేలకూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అటుగా వచ్చిన ఓ వ్యక్తి ఇక్కడ మెట్రో వాటర్ వర్క్స్ తరపున ఎస్టీపి నిర్మాణం చేపడుతున్నామని తెలిపాడని పేర్కొన్నారు. చిత్రపురి కాలనీని హెచ్ఎండిఏ మంజూరు చేసిందని, ఆ సమయంలోనే ఎస్టీపి నిర్మాణం చేసుకున్నా, సరైన నిర్వాహణ లేక నిరుపయోగంగా మారిందన్నారు. ఒకవేళ ఉన్నతాధికారులు ఇక్కడ ఎస్టీపి నిర్మాణం చేపడుతున్నా, సరైన పర్యావరణ సమతుల్య పద్ధతులను పాటించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ 11.ఎకరాల స్థలంలోని చెట్లను ఎవరు నరికివేస్తున్నారు? ఏ పని కోసం నరికివేస్తున్నారు? అన్న విష యంను విజిలెన్స్ విభాగం, అటవీశాఖ, హైడ్రా అధికా రులు సందర్శించి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావ్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మొహ్మద్ ఆరిఫ్, జైరాం, బొడ్డు శ్రీధర్, బిందు, దేవి, దస్తగిరి, సము ద్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి నిధులు పుష్కలం ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,నవంబర్ 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజ కవర్గాన్ని అభివృద్ధి పర్చేందుకు నిధుల కొరత లేదని,ఆయా బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే నిధులు మంజూరు చేయిస్తానని నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం 3వ 3వ వార్డు అన్నా నగర్,అంబేద్కర్ నగర్ బస్తీల్లో విద్యుత్, శానిటేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేశారని వాటి పరిష్కారానికి త్వరిత గతిన అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు రాజేశ్ యాదవ్, మహేశ్, ఇటుక గోపి,గిరి, అజ్‌గర్, శ్రీనివా స్ గౌడ్, జమీల్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

### కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి :

**కంటోన్మెంట్,నవంబర్ 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డునామి నేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. మంగళవా రం 1వ వార్డు సంజీవయ్య నగర్, చిన్నతోకట్ట ప్రాంతాల్లో 6 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగంతం చేయా లన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు వంటి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు.

# అందరి చూపు పల్లె వైపు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాల పరిధిలోని పంచాయతీలలో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపి మరోసారి పట్టుచిక్కించుకోవటానికి పావులు కదుపుతున్నారు. అయితే అధికార పార్టీ అయిన కాంగ్రెస్ ఈ పరిస్థితికి చెక్ పెట్టి ఎక్కువ పంచాయతీలను చేజిక్కించుకోవటానికి పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్రవాప్తంగా డిసిసిల నియామకం కూడా పూర్తి చేసింది. ఒక్క రంగారెడ్డి జిల్లాలో మినహా అన్ని జిల్లాలోనూ జిల్లా కాంగ్రెస్ రధసారథులను నియమించారు. దీంతోపాటు బిఆర్ఎస్ నుంచి గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి చేరడంతో ఈసారి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ బలం గణనీయంగా పుంజుకుంటుందని ఆ పార్టీ వర్గాలు ధీమా వ్యక్తంచేస్తున్నాయి. జిల్లాలో అత్యధిక స్థానాలను గెలిపించుకొని తమ అధిపత్యాన్ని చాటాలని పార్టీ హై కమాండ్ నుంచి జిల్లా కాంగ్రెస్ నాయకులకు మార్గదర్శకాలు అందినట్టు సమాచారం. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యేలతోపాటు, పార్టీ ఇంచార్జీగా ఉన్న సీనియర్ నాయకులకు ఆయా నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ఎన్నికల బాధ్యతలు అప్పగించనున్నారు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసే అభ్యర్థుల విజయం కోసం కృషి చేయటానికి అన్ని ఏర్పాట్లూ చేస్తున్నారు. ఈసారి ఎలాగైనా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి నాయకులంతా కలిసికట్టుగా పనిచేయడానికి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు ఇప్పటికే నియోజకవర్గాల సీనియర్లకు తగిన సూచనలు చేశారు. షాద్‌నగర్, చేవెళ్ల, రాజేంద్రనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాలలో సర్పంచి అభ్యర్థుల ఎంపిక కోసం మండలాలు గ్రామాల వారిగా స్థానిక కాంగ్రెస్ నాయకుల నుంచి ఏకాభిప్రాయాన్ని సేకరించారు. కొన్ని గ్రామాల్లో మాత్రం పోటీకి ఉత్సాహం చూపించే వారి సంఖ్య అధికం కావడంతో ఆయా గ్రామాల అభ్యర్థుల ఎంపిక బాధ్యతను నియోజకవర్గ ఇంచార్జీలు, సీనియర్ నాయకులకు అప్పగించారు.

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు బాధ్యతలను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ శాసన సభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, రాజేంద్రనగర్‌లో ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ ముదిరాజ్, చేవెళ్లలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, భీం భరత్, కల్వకుర్తి కసిరెడ్డి నారాయణరెడ్డిలకు అధిష్టానం అప్పగించింది. దీంతో గ్రామాల్లో చాపకింద నీరులా ప్రచారాన్ని ముమ్మరం చేయటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల పర్యవేక్షకులుగా రాష్ట్ర, స్థాయి జిల్లా స్థాయి నాయకులు గ్రామాలకు వెళ్లనున్నట్లు సమాచారం.

ఇక బీఆర్ఎస్ పార్టీలో కూడా సర్పంచి స్థానాలకు పోటీ చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బిసి స్థానాల్లో కూడా అత్యధిక శాతం పార్టీ నాయకులు ముందుకు రావడంతో కొంత పోటీ అధికమైంది. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పభుత్వం అధికారంలో ఉండడం వల్ల జిల్లాలో ఆ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను అత్యధిక శాతం గెలిపించుకోగలిగింది. ఈసారి కూడా తమ పూర్వ వైభవాన్ని తగ్గకుండా ఉండేలా గులాబీ దళానికి చెందిన ప్రముఖులు అంతా నియోజకవర్గాలలో సీనియర్ నాయకులతో సమీక్షలు సమావేశాలు నిర్వహించి కార్యచరణ తయారు చేస్తున్నారు. ఇప్పటికీ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులుగా రంగంలోకి దిగడానికి ముందుకు వచ్చిన వారి పేర్లను బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసింది. బీఆర్ఎస్ తరఫున ఈ సారి ఎన్నికల ప్రచారంలో జిల్లా వ్యాప్తంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డి, షాద్‌నగర్ మాజీ శాసనసభ్యుడు అంజయ్య యాదవ్, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, రాష్ట్ర నాయకులు ఎన్నికల ప్రచారంలో పర్యటించనున్నారు. స్థానికంగా తమ నియోజకవర్గాల్లో తమ అభ్యర్థుల గెలుపుతో పాటు ఇతర నియోజకవర్గాల్లో గ్రామాల్లో కూడా సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ముఖ్యంగా ఆమె చేవెళ్ల, రాజేంద్రనగర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా మాజీ అధ్యక్షులు నాయకులు బొక్క నర్సింహ్మారెడ్డి, రామ్ భూపాల్ గౌడ్, అందెల శ్రీరాములు యాదవ్, పలువురు సీనియర్ నాయకులు ప్రచారంలో పాల్గొనున్నారని సమాచారం.

# వికారాబాద్ పై సిఎం వివక్ష చూపడం సరి కాదు..

### -అభివృద్ధికి ఆమడ దూరంలో నియోజకవర్గం
### -బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపాల్



మాట్లాడుతున్న గోపాల్ ముదిరాజ్

**వికారాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి మాత్రమే సీఎం లా వ్యవహరిస్తున్నారని, వికారాబాద్ నియోజకవర్గం పై వివక్ష చూపుతున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ దుయ్యబట్టారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో వికారాబాద్‌కు రేవంత్‌రెడ్డి వచ్చి వికారాబాద్‌కు ఎన్నో హామీలు గుప్పించారని, ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. వికారాబాద్ జిల్లా కేంద్రం అభివృద్ధితో పాటు, చుట్టూర ఉన్న నియోజకవర్గాలను అభివృద్ధి చేయాలని, అలాకాకుండా కేవలం కొడంగల్ నియో జకవర్గానికే నిధులు వరదలా తరలిపోతున్నాయని అన్నారు. ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైల్వే ఓవర్ బ్రిడ్జీ పనులు ప్రారంభమయ్యాయని, ప్రస్తుతం ఆ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలకు పేర్లు మారుస్తూ..పాత వాటినే అమలు చేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు దేవదాస్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి వికారాబాద్ కేవలం 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదని దుయ్యబట్టారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా..వికారాబాద్‌లో ఒక్క పరిశ్రమ స్థాపించలేదని, విద్యా, వైద్యం, వ్యవసాయంలో మార్పులు తెచ్చేందుకు ఏ ప్రభుత్వాలు కృషి చేయకపోవడంతో వికారాబాద్ వివక్షకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికైన పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పోరాటం చేస్తే గాని నాయకులు కళ్ళు తెరచుకోరని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ యువ నాయ కులు సుభాన్‌రెడ్డి మాట్లాడుతూ, పెద్ద రోడ్డు ప్రమాదం జరిగితే తప్ప హైదరాబాద్ -బీజాపూర్ హైవే పనులు ప్రారంభించలేరని, ఇప్పుడు మాత్రం రీల్స్ చేస్తూ సోషల్ మీడియాలో ప్రతినిత్యం కనిపిస్తున్నారని చమత్కరించారు. అసెంబ్లీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి ప్రసాద్‌కుమార్ స్పంధించి మన్నెగూడ నుంచి వికారాబాద్ వరకు 4 లైన్ల రోడ్డు నిర్మాణ పనులు జరిగేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, మల్లేశం, అశోక్, గయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ధ్వజస్తంభావిష్కరణ

**ఘట్‌కేసర్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో మంగళవాం ధ్వజ ఆవిష్కరణ చేశారు. అయోధ్య శ్రీభవ్యరామ మందిరంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేత ధర్మధ్వజారోహణ మహోత్సవం సందర్భంగా ఇక్కడ కూడా జరిపారు. శ్రీదండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయస్వామి దేవాలయ ఎదురుగా రోడ్డు డివైడర్ మీద ఏర్పాటు చేసిన జెండాను ఆలయ చైర్మన్ కొంతం రాంరెడ్డి ఎరుగువేశారు. హిందు సోదరులు పాల్గొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అయోధ్యలో రామమందిరం సాకారం కాగా ప్రధాని మోడీ ధర్మజ్వజారోహణను నిర్వహించారని రాముడు ఆదర్శపురుషుడని ప్రతి ఒక్కరూ రామభక్తి కల్గి ఉండాలనివారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, హిందూవాహిణి, నగర ప్రముఖ్, బస్తీ ప్రముఖ్‌లతో పాటు అనిల్, కోటేశ్వరరావు, మహిపాల్‌రెడ్డి, హనుమాన్, రామతీర్థ, ప్రసాద్, అంజిరెడ్డి, మధుసూధన్‌గౌడ్, శ్రీధర్, సిద్ధిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్, మహేందర్, శ్రీశైలం, సంజీవరెడ్డి, రఘు, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ద్వారానే నిధులు అందజేయాలి

### కార్మిక సంఘాల డిమాండ్




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ స్కీంలు, నష్టపరిహారం వంటి వాటి సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఎజెన్సీలకు ఇవ్వకుండ సంక్షేమ బోర్డు ద్వారానే కార్మికులకు నిధులు అందజేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లాలోని భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్ మనుచౌదరికి వినతి పత్రాన్ని అందజేసి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగ సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐటియుసి ఉపాధ్యక్షులు ఉమామహేశ్ మాట్లాడుతూ 1996లో భవన నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రతి భవన నిర్మాణ కార్మికుల దగ్గర రుసుం వసూల్ చేసి వారికి ప్రమాదం జరిగినపుడు, మరణించినపుడు ప్రభుత్వమే కార్మికుల సంక్షేమం సంఘం నిధుల నుంచి అందజేసేదని, ప్రస్తుతం మాత్రం ప్రభుత్వం ప్రైవేట్ ఎజెన్సీలకు ఇవ్వటం వల్ల వారి ఇష్టానుసారంగ వ్యవరిస్తూ మొత్తం నిధులు ఇవ్వకుండ తాత్సారం చేస్తున్నట్లు, అవినీతికి ఆస్కారం ఏర్పడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి దీన్ని వెనక్కి తీసుకుని సిఎస్సీ ద్వారా హెల్త్‌టెస్ట్‌ను రద్దు చేసి హెల్త్‌కార్డులను అందజేయాలని ప్రమాధభీమాను 5లక్షల నుంచి 10లక్షలకు పెంచాలని 60సంవత్సరాలకు పైబడిన వారికి పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు.

పలువురు నాయకులు కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సంక్షేమ బోర్డు ద్వారా నిధులను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వివిధ కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాస్, పరమేశ్వర్, హరినాథ్, వెంకన్న, ప్రవీణ్, యాదన్న, కుమార్, స్వామి, సామిల్, యాదగిరి, వెంకటరమణ, ముసలయ్య, అంజమ్మ, వంశీ, సుదాకర్, శివబాబు, పలువురు ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, సిఐటియు, పలువురు కార్మిక సంఘాల కార్మికులు పాల్గొన్నారు.



అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

## అగ్నిప్రమాదాలపై అవగాహన

**ఘట్‌కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చర్లపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి కె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది విద్యార్థులకు ఫైర్ ఎవాక్యుయేషన్ డ్రిల్, ఫైర్ ట్రయాంగిల్, క్లాసెస్ ఆఫ్ ఫైర్స్‌పై వివరించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారు అవగాహన కల్పించారు. కంబస్టబుల్, ఆయిల్, గ్యాస్, మెటల్ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని వివిధ రకాల ఫైర్ ఎక్స్టింగ్‌విషెర్స్ వాడి ఏవిధంగా నిర్మూలించవచ్చో విషయాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, ఫైర్ లీడింగ్ ఫైటర్ సునీల్ కేతిరెడ్డి, ఫైర్ ఫైటర్ టెక్నికల్ అధికారి సిహెచ్.శ్రీశైలం, ఫైర్ ఫైటర్ వి.శ్రీనివాస్, ఫైర్ ఫైటర్ బి.మురుగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసిలోకి మేడ్చల్ జిల్లా శివారు


### పెరగనున్న కార్పొరేటర్ పదవులు




జిహెచ్ఎంసి పరిధిలోకి వెళ్లనున్న తూంకుంట మున్సిపల్ కార్యాలయం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నగర శివారులోని ఓఆర్ఆర్ లోపల గల మున్సిపాల్టీలను జిహెచ్ఎంసిలో విలీనం చేయటానికి నిర్ణయం తీసుకోవటంతో ఈ విషయం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో చర్చనీయాంశంగ మారింది. నగర శివారులోని 27మున్సిపాల్టీలను, మున్సిపల్ కార్పొరేషన్లను విలీనం చేస్తూ కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవటం ఆ వెంటనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగ మారింది. ఇక మున్సిపాల్టీలు ఉండబోవని, జిహెచ్ఎంసిలో కొనసాగాల్సి ఉంటుందని ఈ విషయం రాజకీయంగా చర్చనీయాంశంగ మారింది. జిహెచ్ఎంసిలో విలీనం కానున్న 27మున్సిపాల్టీలలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు సంబంధించి మున్సిపాల్టీలు మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, దుండిగల్ ఉండగా, మున్సిపల్ కార్పొరేషన్లుగా ఉన్న బోడుప్పల్, ఫీర్జాదిగూడ, జవహర్‌నగర్, నిజాంపేట్ ఉన్నాయి. నగర శివారు ఔటర్ రింగురోడ్డులోని మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్లను జిహెచ్ఎంసిలో విలీనం చేయటానికి ప్రభుత్వం నిర్ణయించటం దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిఓ జారీ చేయటంతో దాదాపు విలీనం చేయటం ఖాయంగ మారింది. అయితే జిల్లా పరిధిలో ఉన్న మున్సిపాల్టీలకు, మున్సిపల్ కార్పొరేటర్లను ఐదేళ్ల పదవీ పీరియడ్ ముగిసి ఏడాది కావస్తున్నప్పటికీ ఇంత వరకు ఎన్నికలు నిర్వహించలేదు. ఇక వీటిని జిహెచ్ఎంసిలో విలీనం చేస్తున్నందున ఇక మున్సిపాల్టీలకు చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు అంటూ జిల్లాలో ఇక లేకుండా పోనున్నారు. ఇక జిహెచ్ఎంసి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మాత్రమే ఉండనున్నారు. ఇక ప్రతి మున్సిపాల్టీ ఒక సర్కిల్‌గా ఉండవచ్చని, లేదా వార్డు ఆఫీస్‌లుగా మారవచ్చని భావిస్తున్నారు. ఇక పదవులు తగ్గి రాజకీయ నిరుద్యోగం ఏర్పడనుందని చెప్పవచ్చు. ఇప్పటి వరకు ఉన్న ప్రతి మున్సిపాల్టీలో ఒకటి లేదా రెండు కార్పొరేటర్లు ఉండవచ్చని భావిస్తున్నారు. ఇక ఎన్నికలు మాత్రం జిహెచ్ఎంసికి ఐదేళ్ల పదవీ కాలం జనవరితో ముగుస్తున్నప్పటికీ 2026లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని చెప్పవచ్చు.

అయితే నగర శివారు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రాంతంలో ఉన్న ఓఆర్ఆర్ శివారు మున్సిపాల్టీలు చాలా వరకు గ్రామీణ ప్రాంతాలుగానే ఉన్నట్లు, వాటిని కూడ జిహెచ్ఎంసిలో విలీనం చేయటానికి ప్రభుత్వం నిర్ణయించటం చర్చనీయాంశంగ మారింది. ఈ విషయం రాజకీయంగా వాడి వేడి చర్చలు జరిగే అవకాశం ఉందని చెప్పవచ్చు.



మృతుల కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నందకిషోర్

## మృతుల కుటుంబానికి ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఇద్దరి నేపాలీల కుటుంబానికి స్థానిక నాయకులు సాయం చేసి ఉదారతను చాటుకున్నారు. నేపాల్ దేశం నుంచి బ్రతుకుదెరువు కోసం వచ్చిన దామర్ టమాటా, కమల్ టమాటాలు ఘటకేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో నివాసం ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరు బైక్‌పై వెళ్తుండగా కొండాపూర్ సమీపంలో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టగా తీవ్రగాయాలై అక్కడకక్కడే మృతిచెందిన విషయం విధితమే. గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ అనంతరం పార్థీవదేహాలను ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని వారి నివాసాలకు తరలించగా పలువురు స్థానికులు వచ్చి విచారం వ్యక్తం చేశారు. దేశం కానీ దేశం నుంచి వచ్చి ఇక్కడ వివాహం కాకుండానే ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో చనిపోవడం అందరిని కలచివేసింది. మేడపాటి సత్తిరెడ్డి (నందకిషోర్) చలించిపోయి వారి కుటుంబానికి రూ.20,000 ఆర్థికసాయంగా అందజేశారు. మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, శ్యామల ముత్యాలు, చందులు కలిసి ఇద్దరి మృతదేహాలకు అంత్యక్రియలకు అవసరమైన ఖర్చులు భరించి దగ్గరుండి దహన సంస్కారాలను పూర్తి చేయించారు.

# కన్నవాళ్లను వదిలేస్తే చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చూసుకోకపోయినా వారికి చట్ట ప్రకారం జరిమానా, శిక్ష పడుతుందని ఆమె స్పష్టం చేశారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమానికి తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ, సంక్షేమం చట్టం ప్రకారం ప్రతి రెవెన్యూ డివిజన్‌కు రెవెన్యూ డివిజన్ అధికారి చైర్మన్‌గా బాధ్యత నిర్వహించటం జరుగుతుందన్నారు. వయోవృద్ధులను ఎవరైనా నిరాధరణకు గురిచేస్తే టోల్‌ఫ్రీ నెంబరు 14567కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్పుకోవాలని సూచించారు. వయోవృద్ధులను ప్రోత్సహించటానికి, ఉత్సాహపర్చటానికి అంతర్జాతీయ వేడుకలను ఘనంగా జరుపుకోవటం జరిగిందని అన్నారు. వయోవృద్ధులను గౌరవించి సన్మానించి సత్కరించటం జరిగిందని వారిలో ఉత్సాహం సంతోషం కనిపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా సిడిపిఓలు, సీనియర్ సిటిజన్స్ అసోసిషియేషన్ సభ్యులు, జిల్లాలోని హోల్డేజ్‌హోమ్స్ సభ్యులు సీనియర్ సిటిజన్స్, వృద్ధులు, జిల్లా సంక్షేమ అదికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బయో మైనింగ్ సైట్ పరిశీలన

**శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త :** తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో సిడిఎంఎ జాయింట్ డైరక్టర్ వి.మమత పర్యటించారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న బయో మైనింగ్ సైట్‌ను, ఆ తరువాత దేవరయాంజాల్‌లోని డిఆర్‌సి సెంటర్‌ను, ఎస్‌బిఎం (స్వచ్ఛ భారత్ మిషన్)లో భాగంగ ఆమె పర్యటించి వాటిని పరిశీలించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి, డిప్యూటీ ఈఈ సునీత, మేనేజర్ శ్రవణ్‌కుమార్, ఎన్విరాల్‌మెంటల్ ఇంజనీర్ కన్నేశ్వర్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వడ్డీ లేని రుణాల చెక్కు అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

## సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీట

### చీఫ్ విప్ పి.మహేందర్‌రెడ్డి

**శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో మహిళలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ప్రతి అభివృద్ధి పథకాలలో భాగస్వాములను చేస్తూ ఆర్థికంగా రాణించేందుకు ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల శుభం పంక్షన్‌హాల్‌లో మేడ్చల్ నియోజకవర్గంకు సంబంధించి ఇందిరా మహిళా శక్తిలో భాగంగ జ్యోతి ప్రజ్వలన చేసి 3,120మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ.2కోట్ల33లక్షల రూపాయలు చెక్కులను, వాటితో పాటు అదే విధంగా బ్యాంకు లింకేజీల కింద రూ.కోటి 41లక్షల రుణాల చెక్కులను కూడ ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఆయనతో పాటు మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మనుచౌదరిలతో కలిసి చెక్కులను ప్రభుత్వ ఛీఫ్‌విప్ ఎమ్మెల్సీ పంపిణీ చేశారు. మహిళల రక్షణ, భద్రతకై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించటానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. జిల్లాలో 3,120మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు 2.33కోట్ల రూపాయలు అందజేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలను చైతన్యం చేయటానికి వివిధ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవటానికి జీవనోపాధిని పెంపొందించుకోవటానికి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు ఆయన సూచించారు. ప్రభుత్వ సహాయంతో పాటు బ్యాంకర్స్ నుంచి లబ్ది పొందటానికి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో ఎస్సీ,ఎస్టీ,బిసిలు సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని మహేందర్‌రెడ్డి సూచించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగటంతో పాటు రాజకీయంగా కూడ రాణించాలని మరింత ముందుకు సాగాలని ఆయన సూచించారు.మహిళలు తమ పిల్లలను చదివించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళలు సైనికులగా మహిళా శక్తిగా రాణిస్తున్నారని అభినందించారు. వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలు పొందటం సంతోషకరమన్నారు. మహిళలు ఉపాధి జీవనోపాధి పొందటం కోసం ఆర్థికంగా రాణించటానికి రుణాలు పొందటానికి యూనిట్స్ ఏర్పాటు పని కల్పించటానికి కరపత్రం ద్వారా అవగాహన కల్పించేందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. కష్టపడితే మరింత గొప్పవారు అవుతారని, ఓ శక్తిగా ఎదుగుతారని అన్నారు. చైనా, జపాన్ లాంటి దేశాల్లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మీరు కూడ అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో మహిళలు కేంద్ర బింధువుగా ఉండటం, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. కొన్ని సార్లు కష్టాలు,సమస్యలు వచ్చినా నిరుత్సాహపడకుండ ధైర్యంగా ఎదుర్కొవాలన్నారు. ప్రపంచంలోనే దేశాల అధ్యక్షులుగా, ప్రధానమంత్రులుగా, కంపెనీల సిఇఓలుగా మహిళలు ఉన్నారని, మహిళలతోనే కుటుంబాలు, సమాజాలు అభివృద్ధి చెందుతాయని, మహిళలు ఉత్పత్తులను తయారీ చేసి ప్రపంచ మార్కెట్లలో పోటీ పడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, జిల్లా గ్రంధాయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అజయ్‌లక్ష్మి, డిఆర్‌డిఓ సాంబశివరావు, మండల తహసీల్దారు సంయుక్త, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అధ్యక్షులు, పలువురు నాయకులు, మహిళా సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత నర్సింహ్మాగౌడ్‌కు పరామర్శ

**శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త :** బిజెపి పార్టీకి సోషల్ మీడియా ద్వారా సేవలు అందిస్తున్న బిజెపి నాయకులు మామిడి నర్సింహ్మాగౌడ్ అనారోగ్యానికి గురికావటం హాస్పిటల్‌లో చికిత్సలు పొందటంతో ఆయనను జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మూడుచింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులు టి.నరేందర్‌గౌడ్,పలువురు నాయకులు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. మంగళవారం మూడుచింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులు టి.నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు వెళ్లి కలిసి ఆయనను పరామర్శించారు. ఆరోగ్యంగా ఉండాలని త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు నాయకులు తెలిపారు. అదే విధంగా ఆ తరువాత ఇటీవల జిల్లా బిజెపి రూరల్ ఉపాధ్యక్షులుగా నియమితులైన వంగరి హృదయ్‌కుమార్‌కు, గౌరారం జగన్‌గౌడ్‌లకు పలువురు బిజెపి నాయకులు కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేందర్‌రెడ్డి, నాగరాజ్‌చారి, సుధాకర్‌నాయక్, వెంకటేష్‌నాయక్, శ్రీశైలం, పరమేశ్, మహేశ్, వీరేశ్‌నాయక్, పి.మహేశ్, జగన్మోహన్‌రెడ్డి, జి.రమేశ్ పలువురు పాల్గొన్నారు.





అహ్మద్‌ఖాన్‌ను సన్మానిస్తున్న ఫెమినా మహిళా మండలి సభ్యులు

## ఆత్మరక్షణ కొరకు కరాటే, కుంగ్ ఫూ నేర్చుకోండి

**మాస్టర్ అహ్మద్ ఖాన్**

**షాద్‌నగర్, నవంబరు 25, ప్రభాతవార్త :** ఇటీవలే కుంగ్ ఫు, కరాటేలో నంది అవార్డు,మరియు లెజెండరీ మార్షల్ ఆర్ట్స్ లైఫ్ టైం లేగసి అవార్డు పొందిన షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ కు అరుదైన గౌరవం దక్కింది. సయ్యద్ సుల్తాన్ ఫౌండేషన్, ఫెమినా మహిళా మండలి ఫౌండర్ అండ్ చైర్మన్ సయ్యద్ అలియా సుల్తానా అధ్వర్యంలో సోమవారం ఫరూక్‌నగర్‌లో గల అంజుమన్ ఫంక్షన్ హాల్‌లో గౌరవంగా శాలువా, పూలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లలు, మహిళలకు రక్షణ లేకుండా ఉందని నిత్యం ఎక్కడో ఒకచోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని అందుకే మహిళలు, ఆడపిల్లలు దృఢంగా తయారవ్వాలని,ఆత్మరక్షణ కొరకు కరాటే, కుంగ్ ఫు వంటి విద్యలు నేర్చుకోవాలని వాటితోనే మనల్ని మనం స్వీయ రక్షణ చేసుకోగలుగుతామని అన్నారు. ఈ సందర్భంగా తనను సన్మానించినదుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**కాంగ్రెస్ యువ నాయకుడు జాంగారి రవి**



జాంగారి రవి

**షాద్‌నగర్, నవంబరు 25, ప్రభాతవార్త :** దొంగలు పడ్డ ఆరు నెలలకు అదేదో మొరిగినట్టు దళితుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్య కేసులో అన్ని కార్యక్రమాలు అయిపోయాక తీరికగా వచ్చి ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి అన్నారు. ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత ఎర్ర రాజశేఖర్ పరువు హత్య పై నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాలు మేధావులు మీడియా అండగా నిలిచి న్యాయం కోసం నినదిస్తుంటే బాధ్యత గల ప్రతిపక్ష పార్టీలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏమి పట్టించుకోకుండా వేడుక చూసిందని, తీర దశదినకర్మ రోజు కొందరు నాయకులు వచ్చి హడావిడి చేసి వెళ్లిపోయారన్నారు. దళితులు అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తామంటే కుదరదని హెచ్చరించారు.

## ఒత్తిడిని జయిస్తే.. అన్ని విజయాలే..!

**జిమ్స్ఆరోగ్య అవగాహన సదస్సులో ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనాథ్ రావు**

**నందిగామ, నవంబరు 25, ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యం అని, మానసిక ఒత్తిడిని జయించిన వారికి విజయాలు వర్తిస్తాయని జిమ్స్ ఆస్పత్రి వైద్యులు, ప్రొఫెసర్ శ్రీనాథ్ రావు అన్నారు. మంగళవారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ సహకారంతో జిమ్స్ హోమియోపతి మెడికల్ కాలేజ్ మరియు ఆస్పత్రి, మానసిక చికిత్స విభాగం కమ్యూనిటీ మెడిసిన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మానసిక ఆరోగ్య అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత ,వయవృద్ధులు అందరూ వయోపరిమితి లేకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించడం మంచిదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భావోద్వేగ శ్రేయస్సును ప్రోత్సహించడం కోసం, మానసిక ఒత్తిడిని తగ్గించడం కోసం ,ఆరోగ్యం పై అవగాహన పెంచే జిమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిమ్స్ ఆసుపత్రి డాక్టర్లు డాక్టర్ పూనమ్ సుతార్, డాక్టర్ తమిళ్ సెల్వన్, సెక్రటరీ వీణ, వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్, హై స్కూల్ హెడ్మాస్టర్ రాజారెడ్డి, జిమ్స్ ఆస్పత్రి వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చేగుర్లో జిమ్స్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**కొడంగల్,నవంబరు 25, ప్రభాతవార్త :** లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం కొడంగల్ పట్టణంలో చోటుచేసుకుంది.సంఘటనకు సంబందించి పోలీసుల కథనం మేరకు.. దుద్యాల మండలంలోని చిల్ముల్‌మైలారం గ్రామానికి చెందిన హన్మయ్య(35) పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై వెళ్తున్న సమయంలో కొడంగల్ నుండి మహబుబ్‌నగర్ వైపు వెళ్తున్న లారీ (ఎంహెచ్ 46బీఎఫ్0048) ఢీకొట్టింది.దీంతో హన్మయ్య అక్కడికక్కడే మృతిచెందాడు.సంఘటనపై మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల ఏర్పాటు షెడ్‌కు భూమిపూజ



షెడ్ నిర్మాణానికి భూమిపూజలో పాల్గొన్న నాయకులు

**కొడంగల్,నవంబరు 25, ప్రభాతవార్త :** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆశమ్మకుంట తండాకు వెళ్ళే మార్గంలో ప్రభుత్వ స్థలంలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు షెడ్డు నిర్మాణం చేస్తున్నారు.ఇందుకు సంబందించి అర ఎకరం స్థలంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ చేతుల మీదుగా భూమిపూజ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రూ.34లక్షల వ్యయంతో షెడ్డు నిర్మాణం చేస్తున్నారని,దీని ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు సంబందించిన ప్లాస్టిక్ సేకరించి ఇతర ప్రాంతాలకు పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్,పంచాయతీరాజ్ డీఈ సుదర్శన్‌రావు,ఏఈ రవికిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**కొడంగల్,నవంబరు 25, ప్రభాతవార్త :** జీఓ 81 ప్రకారం 61 ఏళ్ళు పూర్తియిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏలు మంగళవారం కొడంగల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం పట్టణంలోని కడా కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వేఖరిని వాడాలంటూ వీఆర్ఏలు 80 రోజుల పాటు పోరాటం చేయగా ప్రభుత్వం చర్చలు జరిపి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రస్తుత ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.



కొడంగల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విఆర్ఎలు

## చెకుముకి సైన్స్ సంబరాలకి ఎంపికైన నాగారం సెరినిటి విద్యార్థులు

**కీసర,నవంబరు25,ప్రభాతవార్తః** చెకుముకి సైన్స్ సంబరాలు 2025కి జిలా స్థాయిలో నాగారం సెరినిటి పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మంగళవారం తెలిపారు.పాఠశాలకు చెందిన 10 తరగతి విద్యార్థిని భాగ్య శ్రీ,9వ తరగతి విద్యార్థి క్రిష్ణ చైతన్య,8వ తరగతి విద్యార్థి త్రిలోచనలు ఎంపికైట్లు తెలిపారు.



చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపికైన నాగారం సెరిటిని విద్యార్థులు

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయండి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి**

**షాద్‌నగర్, నవంబరు 25, ప్రభాతవార్త :** బడావో బేటి పడావో కార్యక్రమము మంగళ వారం చించోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, అక్రమ రవాణా పై విద్యార్థుల అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యా మరియు భద్రత ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అవసరమని ప్రతి విద్యార్థిని బాధ్యతాయుతంగా ఉంటూ ఏదైనా సమస్య వచ్చినట్లయితే 1098 హెల్ప్ లైన్ కి సమాచారం అందించగలరని తెలియజేయడం జరిగింది. ఉన్నత విద్యను అభ్యసిస్తూ లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థిని లు బాల్యవివాహాలపై నాటకీకరణ , పాటలు , నృత్యం చేస్తూ అవగాహన కల్పించడం జరిగింది . నాటకీకరణ చేసిన విద్యార్థిని లకు బహుమతులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీం నరేష్ ఎస్ఐ, స్కూల్ ప్రిన్సిపల్ రసూల్ , ఉపాధ్యాయులు మంజుల, ఆశ్రిత ఎన్జీవో గీత, ఐ సి పి ఎస్ జ్యోతి ,అంగన్వాడి టీచర్లు యాదమ్మ, చందన పుష్ప పాల్గొనడం జరిగింది.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

# కీసరగుట్ట హుండీ ఆదాయం రూ.1 కోటి 26 లక్షల 93 వేల 713



కీసరగుట్టలో హుండీ లెక్కిస్తున్న భక్తులు

**కీసర, నవంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయ కార్తీక మాసం 22 అక్టోబరు నుండి 20 నవంబరు వరకు వచ్చిన దేవస్థాన ఆలయాన్ని మంగళవారం లెక్కించారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సహాయ కమీషనర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో దేవస్థాన ఆదాయాన్ని లెక్కించారు.పూజా టికెట్ల ఆదాయం 21 లక్షల 90 వేల 50 రూపాయలు,శ్రీ స్వామి వారి ప్రసాదముల ఆదాయము 33 లక్షల 76 వేల 580 రూపాయలు,ఇతర ఆదాయం 40 లక్షల 77 వేల 65 రూపాయలు,హుండీ ఆదాయం 30 లక్షల 50 వేల 18 రూపాయలు వచ్చింది.మొత్తంగా 1 కోటి 26 లక్షల 93 వేల 713 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి,ట్రస్టు బోర్డు మెంబర్లు నల్ల మధుసూధన్‌రెడ్డి ,రెడ్డబోయిన ప్రవీణ్ కుమార్,క్రిష్ణారెడ్డి,రాజు,ముత్యాలు,దుర్గా ప్రసాద్‌గౌడ్,అమరేందర్,కుమార్.రాజిరెడ్డి,అనిత,శంకరయ్య ,సాయిలు ,ప్రభాకర్‌గౌడ్,సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు నోటు పుస్తకాల పంపిణీ

**షాద్‌నగర్, నవంబరు 25, ప్రభాతవార్త :** సి.ఎస్.ఆర్.ఎమ్.సీ. ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్, నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి టీ. శ్రీను షాద్‌నగర్ లోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో చదువుతున్న బాల బాలికలకు 2100 నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు సహాయ సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ నోటు పుస్తకాల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి**

**యాచారం,నవంబరు 25, ప్రభాతవార్త :** ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికలలో సరైన బుద్ధిచెప్పాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. యాచారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ అధ్యక్షతన యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్లో మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..రైతులు , మహిళలు , యువత కాంగ్రెస్ పార్టీ తమకిచ్చిన హామీలను గుర్తు చేసుకొని సమాధానం చెప్పడానికి ఇదే సరైన సమయమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం ద్వారా దశలవారీగా ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయల సాయం అందించడానికి కృషి చేసిందని,నాడు అందరికీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించిన కాంగ్రెస్ ఒక్క కుటుంబానికి కూడా సాయం చేయలేదని విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట అన్ని దళిత కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక చేయూత అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మరిచిపోయారని దుయ్యబట్టారు. కేసీఆర్ కిట్ , అమ్మఒడి తదితర పథకాలను రద్దు చేసారని , గర్భిణిలు , పిల్లల పౌష్టికాహారం పథకానికి తూట్లు పొడిచారని మండిపడ్డారు. ఉద్యోగులు పిఆర్సీ , ఆరు పెండింగ్ డిఎలు , రిటైర్మెంట్ బెనిఫిట్స్ అడిగితే వారిని ప్రజా వ్యతిరేకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కేసీఆర్ పాలనలో గాడిలోపడిన వ్యవసాయ రంగం , కాంగ్రెస్ పాలనలో మళ్లీ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఎన్నికల కోసం చీరలు పంచడం తిరిగి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ గురించి కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాచ్య బాష, పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

# కాంగ్రెస్ పాలనలో మహిళలకు అగ్ర తాంబూలం

**చేవెళ్ల, నవంబరు 25, ప్రభాతవార్త :** సంక్షేమ పథకల్లో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్, మొయినాబాద్ మండలాల్లోని మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 3.6922 కోట్లు విలువ చేసే వడ్డీ లేని రుణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మన ప్రాంత అభివృద్ధి, మన ప్రజల ఆర్థిక ప్రగతి కోసం ప్రభుత్వం చేపట్టిన అత్యంత ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలలో వడ్డీ లేని రుణాలు ఒకటన్నారు. మన గ్రామాల్లో, పట్టణాల్లో చిన్న వ్యాపారాలు చేసే వారు, కూలి జీవనం సాగించే వారు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు ఇవాళ్టికి కూడా అధిక వడ్డీ రేట్లకు అప్పులు తీసుకుని ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మనందరికీ తెలుసు. అదే సమయంలో, చిన్న వ్యాపారాన్ని పెద్దగా మార్చే శక్తి ఉన్నా, ఆర్థిక సాయం లేనందువల్ల ఎంతో మంది వెనుకబడిపోతుంటారు. ఇలాంటి పరిస్థితులను మార్చేందుకు ప్రభుత్వం గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి మహిళను కోటీశ్వరాలను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని మరో పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో చంద్రకళ, తాసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, మాజీ సర్పంచులు దావల్ గారి గోపాల్ రెడ్డి, లావణ్యశంకర్, రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, జనార్దన్ రెడ్డి, జహంగీర్, నర్సింలు, బీమయ్య, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు జగన్ రెడ్డి, నర్సింలు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

# సిసి రోడ్లపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి

**చేవెళ్ల, నవంబరు 25, ప్రభాతవార్త :** సీసీ రోడ్లపై తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలంటూ బీజేపీ నాయకులు డాక్టర్.మల్గారి వైభవ్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, స్థానికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో మేనేజర్ రాఘవేంద్రకు వినతిపత్రం అందజేశారు.చేవెళ్ల గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న సీసీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు అత్యవసరమని పేర్కొన్నారు. ఎందుకంటే ఈ మార్గంలో మోడల్ స్కూల్,ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్,జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్, ఎస్సి హాస్టల్ వంటి విద్యాసంస్థలకు వెళ్తున్న వందలాది విద్యార్థులు ప్రతిరోజూ రాకపోకలు చేస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్ డబ్బులు కోసం పెద్ద సంఖ్యలో వృద్ధులు సైతం ఇదే రహదారిని వినియోగిస్తున్నారని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా రెండు సినిమా థియేటర్లు ఉండటం, గురువారం అంగడి బజార్ రోజున ప్రజలు భారీగా రాకపోకలు చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోందని, వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకుని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు మున్సిపల్ అధికారులను కోరారు.పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ శార్వలింగం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి ఆరేపల్లి అశోక్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, స్వచ్ఛభారత్ సెల్ జిల్లా కార్యదర్శి పిసరి శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ రెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి వడ్డే గణేష్, బిజెపి నాయకులు చాకలి శ్రీనివాస్, బీరప్ప, కర్ణాకర్, రాజు, యాదయ్య, రమణమూర్తి, పగ వెంకటేష్, జయసింహ రెడ్డి బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## అంగడి చిట్టంపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నాం

**మొక్కజొన్న పరిశోధన విభాగం సంచాలకులు డా.సుజాత**



ఉచితంగా మొక్కజొన్న విత్తనాలను పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు,తదితరులు

**పూడూరు, నవంబరు 25, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం మొక్కజొన్న పరిశోధన విభాగం సంచాలకులు డా.సుజాత పేర్కొన్నారు.మంగళవారం అంగడి చిట్టంపల్లి గ్రామాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం బృందం పర్యటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ వచ్చే మూడు సంవత్సరాలపాటు శాస్త్రవేత్తలు సమగ్రంగా అధ్యాయనంచేసి వ్యవసాయరంగం అభివృద్ధికి తోడ్పడుతామని వివరించారు.పొల్లాలో మట్టి నమూనా పరీక్షలు ,యాంత్రీకరణ ,సాంకేతిక పరమైన మెలకువలు నికర ఆదాయం పెంచడం దీని ముఖ్యఉద్దేశమన్నారు.ఈ సందర్భంగా 12 మంది రైతులకు మేలైన రకాల మొక్కజొన్నవిత్తనాలను ఉచితంగా పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.మల్లయ్య,డా.శ్రావణి,మండల వ్యవసాయాధికారి తులసారాం,విస్తీర్ణ అధికారి ఎలియాస్,రైతులు చెన్నయ్యగౌడ్ ,రవి,జంగయ్య, నవాజ్‌రెడ్డి, విఠలయ్య తదతరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

**దుద్యాల్, నవంబరు 25, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. ఎంపీవో సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ ఖాజ లతో కలిసి భూమి పూజ చేశారు. 70 లక్షల కాడ ప్రత్యేక నిధులతో గ్రామపంచాయతీ భవనం నిర్మించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఖలీల్, మండల్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ హాజీ, హ నుమంతు, రాఘవేందర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి భూమి పూజల చేస్తున్న నాయకులు

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**షాద్‌నగర్, నవంబరు 25, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం పరిపూర్ణ క్యాటరింగ్స్ ఏడెల్లి లక్షి శ్రీనివాస్ ( పద్మశాలి ) దంపతులు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం ఈ కార్యక్రమం జరిగింది,ఇట్టి కార్యక్రమానికి అన్నదాత కుటుంబ సభ్యులు రాజేష్ స్వామి,సంగీత,ఉడుత సంధ్య, రఘునందన్ స్వామి,యెన్నెం నరేందర్ స్వామి ,శివకుమార్ స్వామి,అవినాష్ స్వామి, విజయ్ స్వామి,అఖిలేశ్ స్వామి, నరేష్ స్వామి,తరుణ్ స్వామి, రాజగోపాల్,శ్రీకాంత్ మరియు శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరం కమిటీ సభ్యులు అలాగే శ్రీ శివమారుతీ మందిర అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు మరియు మల్చలం మురళి, రంగంపల్లి రమేష్ గౌడ్ స్వామి, అయ్యప్ప స్వామి సేవకులు షాద్ నగర్ కిరాణా షాప్ అసోసియేషన్ సభ్యులు కూచురి ప్రవీణ్,పొగాకు శ్రీనివాస్,చేగు గౌరీ శంకర్, పల్లాటి శ్రీకాంత్, శంకరయ్య, కల్వ పాండు,ఆకుల వేణు, గుండ్ల నరేష్,శివ్వ రాజు,ఆగిరు వెంకటేష్, తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

## సామాజిక సేవ అభినందనీయం

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల, నవంబరు 25, ప్రభాతవార్త :** సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. తంగడపల్లి మడికట్టు గ్రామంలో విద్యార్థులకు పమేనా రాములు సొంత నిధులతో విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్స్ ను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. తంగడపల్లి మడికట్టు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాములు ముందుకు రావడం శుభ పరిణామమని కొనియాడారు. గ్రామాభివృద్ధిలో ఇలాంటి వ్యక్తులు ముందుండాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోపాల్ వెంకటేష్ గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న ఎమ్మెల్యే

## కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి

**ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి**

**చేవెళ్ల, నవంబరు 25, ప్రభాతవార్త :** కార్మిక వ్యతిరేక ఫాసిస్టు మతతత్వ బిజెపి అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత పారిశ్రామిక రంగాన్ని దేశ విదేశి పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడీ శక్తులకు ఎదురులేకుండా చేయటానికి కేంద్ర ప్రభుత్వము 29 రకాల చట్టాలను తొలగించి నాలుగు చట్ట స్వభావము లేని లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తుందని తెలిపారు అదేవిధంగా పూర్తిగా నాలుగు లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే 8 గంటల పని విధానం పోయి దాని స్థానంలో 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందని దీని ద్వారా కార్మికులకు అదనపు పని గంటల భారం పడుతుందని తెలిపారు.కార్మిక వర్గమంతా ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు 29 రకాల లేబర్ కోడ్లను పునరుద్ధరించాలని లేదంటే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మహిళా సంఘం నాయకురాలు లలిత రామచంద్రయ్య పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎఐటియుసి నాయకులు

## బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

**షాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే నని బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. బిసి రిజర్వేషన్ సాధన సమితి షాబాద్లో నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష మంగళవారంతో 44వ రోజుకు చేరింది. ఈదీక్షలో షాబాద్ మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిసిలకు రావల్సిన న్యాయపరిమైన రిజర్వేషన్ శాతాన్ని కొందరు కుట్రతో అడ్డుకుంటున్నారని ఆరోపించారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిలకు రాజకీయాల్లో స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు రవీందర్, రాజేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింహులు, రాజు, జంగయ్య, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.